జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 8-9-2025 పేజీలు : 7

కరీంనగర్, ప్రజాజ్యోతి :

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ, కేసీఆర్ తనయ కల్వకుంట్ల కవిత సస్పెన్షన్ ఎపిసోడ్... ఉమ్మడి జిల్లాలో ఉత్కంఠ రాజకీయాలకు తెరతీసింది. ఊహించినట్టుగానే బీఆర్ఎస్ అధిష్ఠానం కవితను పార్టీ నుంచి గెంటేయడంతో అటు బీఆర్ఎస్, ఇటు జాగృతి శ్రేణులు అయోమయంలో పడిపోయాయి. తాజా పరిణామాలతో గులాబీ కండువాతో పాటు జాగృతి కండువా కప్పుకుని పని చేసిన నేతలు.. ఎటుపోవాలో తేల్చుకోలేని సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. బీఆర్ఎసలో కొనసాగటమా..? జాగృతి వెంట నడవటమా..? అనేది ఉత్కంఠగా మారింది. విభజిత జిల్లాల్లోని కవిత అనుచర నేతల స్టాండ్ ఏమిటనేది ఇంకా తేలాల్సివుంది. బీఆర్ఎసలోని కీలక నేతలు, అసంతృప్తనేతలు కవిత వెంట నడుస్తారా? అనేది కూడా చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితపై పార్టీ అధిష్ఠానం వేటు వేయడం కలకలం రేపుతోంది. పార్టీ వ్యతరేక కలాపాలకు పాల్పడుతుండటంతో కవితను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లుగా బీఆర్ఎస్ అధిష్ఠానం ప్రకటించింది. దీంతో ఉమ్మడి వరంగల్ గులాబీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి తెలంగాణ జాగృతి పేరుతో కవిత బీఆర్ఎసతో కలిసి పని చేశారు. ఏటా ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించటంతో మహిళలకు బాగా చేరువైంది. విద్యార్థులను కలుపుకుని తెలంగాణ ఉద్యమంలో జాగృతి కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు. కాకతీయ యూనివర్సిటీ సమస్యలపైన జాగృతి కార్యకర్తలు ఆందోళనలు చేపట్టారు. కొన్నేళ్లుగా బీఆర్ఎసతో కలిసి జాగృతి కార్యకర్తలు అనేక ఉద్యమాల్లో పాల్గొన్న చరిత్ర ఉంది. అయితే చాలామంది కార్యకర్తలు, నాయకులు జాగృతి కార్యక్రమాల్లో పాల్గొంటూనే బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. కవితను పార్టీ నుంచి బహిష్కరించటంతో పార్టీ, జాగృతిలో పని చేస్తున్న కేడర్ సందిగ్ధంలో పడిపోయింది.



# కవిత వెంట నడిచేదెవరు!?

- బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌తో అయోమయంలో గులాబీ, జాగృతి కేడర్ - ఇన్నాళ్లు కలిసి పని చేసిన గులాబీ, జాగృతి శ్రేణులు

## ఎస్సీ ,ఎస్టీల ఫిర్యాదులకు అధికారులు వెంటనే స్పందించాలి

- వాళ్లకు సత్వరమే న్యాయం జరిగేలా చూడాలి
- లేదంటే ఎంతటి వారైనా శిక్షకు అర్హులవుతారు
- జాతీయ ఎస్సీ కమిషన్ నెంబర్ వడ్డేపల్లి రామచందర్

7 లో..



ఎన్టిపిసి ,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 7: ఎస్సీ ఎస్టీలు తమకు అన్యాయం జరిగిందని అధికారులకు ఫిర్యాదులు వేస్తే వెంటనే స్పందించి వాళ్లకు సత్వ రమే న్యాయం జరిగేలా చూడాలని ,లేదంటే ఎంతటి వారైనా శిక్షకు అర్హులవుతారని జాతీయ ఎస్సీ కమిషన్ నెంబర్ వడ్డేపల్లి రామచందర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నిమజ్జనోత్సవాలు భేష్...

జిల్లా కలెక్టర్, కమిషనర్లకు అభినందనలు
శానిటేషన్ సిబ్బంది నుండి కరెంట్ సిబ్బంది వరకు అంతా బాగా పనిచేశారు
ప్రసాదాల వితరణ సంస్థల సేవలు అభినందనీయం
కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 07, (ప్రజాజ్యోతి) కరీంనగర్ లో గణేశ్ నిమజ్జన ఉత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేరుపేరునా కృతజతలు తెలిపారు. ముఖ్యంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాల నిర్వహణకు పాటుపడిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ సహా పోలీస్, మున్సిపల్, శానిటేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఫిషరీస్ సహా అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం ఒక ప్రకటన విడుదల చేశారు. హిందువులంతా ఒకే వేదికపై వచ్చి ధార్మిక వాతావరణంలో నిమజ్జనోత్సవాలను జరుపుకోడం చాలా సంతోషంగా ఉందన్నారు.

మిగతా 6లో...

# ఆలోచనలే ఆత్మశక్తి, సనాతన ధర్మం చూపిన మహోన్నత సత్యం

## మనసు ఏ దిశగా పరిగెడితే, జీవితం ఆ దిశగానే సాగుతుంది!



**గోల్లపల్లి, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** మనిషి జీవితం అనేది అతని ఆలోచనల ప్రతిబింబం మనం ఎలాగు ఆలోచిస్తామో మన జీవితం కూడా అచ్చం అలాగే మలచబడుతుంది సనాతన ధర్మంలో ఆలోచనలకు ఇచ్చిన ప్రాధాన్యత అపారం ఉపనిషత్తులు, గీత, వేదాలు అన్నీ మనకు స్పష్టంగా చెప్పిన సందేశం ఏమిటంటే మనస్సే కారణం మన బంధానికి మన విముక్తికి కూడామనస్సులో పుట్టిన ప్రతి ఆలోచన శక్తివంతమైన విత్తనం ఆ విత్తనమే మన భవిష్యత్తు వృక్షాన్ని పెంచుతుంది మంచి ఆలోచన అనేది పుష్పాన్ని ఇచ్చే విత్తనం చెడు ఆలోచన అనేది ముళ్లను ఇచ్చే విత్తనం కాబట్టి సనాతన ధర్మం మనకిచ్చిన గొప్ప పాఠం మన ఆలోచనలను మనం నియంత్రించుకోవడంమనిషికి విచక్షణా జ్ఞానం ఉన్నది కాబట్టి అతను తన ఆలోచనలను ఎంచుకోవచ్చు జంతువులకు ఆలోచించే సామర్థ్యం పరిమితం కానీ మనిషి మాత్రం దేవుడిచ్చిన వరంగా స్వేచ్ఛా సంకల్పం పొందాడు అదే కారణంగా మనం ఎలా ఆలోచిస్తామో మనం ఎలాంటి మనుషులమవుతామో అది నిర్ణయించబడుతుందిభగవద్గీతలో శ్రీకృష్ణుడు స్పష్టంగా చెప్పారు యథా భావిస్తే తథా భవతి అంటే మనం ఎలాగు ఆలోచిస్తామో మనం అలా అవుతాం ధ్యానంలో మునిగిన మనిషి పరమాత్మస్వరూపుడు అవుతాడు లోభం ద్వేషం, హింస వంటి ఆలోచనలతో జీవించినవాడు అంధకారంలో పడతాడు అందుకే ఋషులు మనకు ఎప్పుడూ శుభాశయాలతో సత్యనిష్ఠతో ధర్మబద్ధమైన ఆలోచనలతో ఉండమని బోధించారుఆలోచనలే ఆత్మశక్తి మన మనస్సు శుభ్రంగా ఉంటే మన శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది మన మనస్సు దుష్ట ఆలోచనలతో నిండితే, మనకు రోగాలు, బాధలు వెంటాడతాయి ఇది కేవలం ఆధ్యాత్మిక సత్యమే కాదు, శాస్త్రీయ సత్యం కూడా నేటి వైద్య శాస్త్రం చెబుతున్నది మైండ్ ఇస్ పవర్‌ఫుల్ హీలర్ అంటే మనసు సరిగా ఉంటే శరీరం కూడా సరిగా ఉంటుందిఅందుకే సనాతన ధర్మం మనకు ఇచ్చిన మార్గదర్శకం ఏమిటంటే సత్సంగం చేసుకోవాలి, మంచి మనుషుల సహవాసం కలిగి ఉండాలి.సత్భావనలు పెంచుకోవాలి, ఎప్పుడూ శుభకార్యాలనే ఆలోచించాలిసత్సంకల్పంతో నడవాలి, మనం ఎంచుకునే ఆలోచనలే మన గమ్యాన్ని నిర్మిస్తాయి.ఆలోచనలు లేని మనిషి అసలే ఉండడు. కానీ ఆలోచనల దిశే ముఖ్యం ధర్మమార్గంలో ఆలోచిస్తే మనిషి దేవతత్వాన్ని పొందుతాడు. అధర్మమార్గంలో ఆలోచిస్తే అసురత్వాన్ని పొందుతాడు కాబట్టి మనం ఎంచుకోవలసింది శుభమైన, సానుకూలమైన ఆలోచనలు. అదే మన సనాతన ధర్మ బోధమన ఆలోచనలే మన భవిష్యత్తు మనం ఆలోచనలను ఎంచుకునే శక్తి కలిగి ఉన్నాము. ఆ శక్తిని సనాతన ధర్మం చూపిన విధంగా శుభమార్గంలో ఉపయోగిస్తే, జీవితం యోగక్షేమాలతో నిండి ఉంటుంది. అనంతుల భూమయ్యసామాజిక కార్యకర్త, మానసిక కౌన్సిలర్సనాతన ధర్మ విశ్వాసి, ప్రజా సేవకుడు గోల్లపల్లి

# సామాజిక సేవతోనే యువతకు గుర్తింపు లభిస్తుంది

## జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు









**కోరుట్ల సెప్టెంబర్ 07 ప్రజాజ్యోతి ప్రతినిది**
కోరుట్ల పట్టణం లోని హాజీపూర కింగ్స్ గార్డెన్ లో కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ అధ్వర్యంలో నిర్వహించిన సామాజిక కార్యకర్తల సన్మానం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో యువత సమాజ సేవలో ముందంజ లో ఉందని అన్ని వర్గాలకు చెందిన యువత కలిసిమెలిసి సమాజ సేవకు కలిసి కదలడం సంతోషకర మన్నారు. సామాజిక సేవతో వచ్చే మానసిక సంతృప్తి, కుల మతాలకతీతంగా సేవ చేయాలని గుర్తు చేశారు.కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహస్తున్న. ఈ కార్యక్రమం సమాజసేవకులకు నుంచి ఉత్సాహం అందిస్తుంది అన్నారు. రక్తదానం పేదలకు సాయంగా నిలవడం ఆపద సమయంలో అండగా ఉండడం వంటి అనేక కార్యక్రమాలు చేపడుతూన్న సామాజిక సేవకులు తమ స్ఫూర్తిని అలాగే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ సిద్ధికి, ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోరుట్ల చిలువేరి లక్ష్మీ రాజాం, ప్రధాన కార్యదర్శి కత్తిరాజ్ శంకర్, ఇలియాజ్ ఖాన్, మసూద్ ఆలీ,కాంగ్రెస్ నాయకులు నయీమ్, టీఆర్ఎస్ నాయకులు ఫాహీమ్, కౌన్సిలర్ పాత్రికేయులు,మిర్జా ముక్రం,ఎండీ సుజాయిత్ అలీ,జకీర్ హుస్సేన్,ఖలీల్ పాషా,ఎండీ జమిల్,ఎండీ అతిక్, సోషల్ సర్వీస్ సొసైటీ నిర్వాహకులు అమీర్ ఖాన్, షాఖాన్. సోషల్ ఆక్టివిటీస్ బ్లడ్ డోనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తరం తరాల అనుబంధానికి వేదికగా మారిన జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్"



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్07, ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణం లోనీ జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్ లో గ్రాండ్ పేరెంట్స్ డేను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు నర్సరీ విద్యార్థుల అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు అందరూ ఒకేచోట చేరుకొని అనాదోస్తావల్తో పాల్గొని పిల్లలతో మధురక్షణాలనుగడిపారుఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం పెద్దల కోసం ఆటల కార్యక్రమాలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. ఆటలలో పాల్గొన్న అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు ఆనందోత్సాహంతో బాల్యంలోకి వెళ్లినట్టుగాఅనుభూతి పొందారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు మాట్లాడుతూ అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలతో గడపడం ఈ తరం పిల్లలకు అత్యంత అవసరం టెక్నాలజీ యుగంలో పెద్దల సాన్నిధ్యం పిల్లలలో విలువలు క్రమశిక్షణ, ఓర్పు, గౌరవం వంటి గుణాలను పెంపొందిస్తుంది. నేను చిన్నప్పుడు నా అమ్మమ్మ, తాతయ్యల దగ్గర గడిపిన రోజులు నా జీవితానికి గొప్ప పాఠశాలలాంటివి వారి ప్రేమ అనుభవం సలహాలు పిల్లలకు అమూల్యమైన ఆస్తి అని తెలిపారు.అలాగే పాఠశాల డైరెక్టర్ హరిచరన్ రావు మాట్లాడుతూ అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు కుటుంబానికి ఆధ్యాత్మిక బలం, సాంప్రదాయాల వారసులు వారితో సమయం గడపడం పిల్లలకు అదృష్టం, పెద్దలకు ఆనందం అని పేర్కొన్నారుకార్యక్రమంలో పాల్గొన్న అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు మాట్లాడుతూ "మనవళ్లతో ఇలాంటి వేడుకలు మాకు సరికొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయి మా అనుభవాలను పంచుకునే అవకాశం కల్పించిన పాఠశాల యజమానానికి కృతజ్ఞతలు అని తెలిపారుచివరగా, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు ప్రదర్శించగా, "వృద్ధాశ్రమం" అనే అంశంపై నాటిక అందరినీ ఆలోచనలో ముంచెత్తింది. వృద్ధులను గౌరవించాలి, వారిని వృద్ధాశ్రమాల్లో కాకుండా మన ఇళ్లలోనే ఆదరాభిమానాలతో చూసుకోవాలి అనే సందేశం ఆ నాటిక ద్వారా స్పష్టంగా తెలియజేయబడింది.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# సూర్య దేవాలయం లో ప్రత్యేక పల్లకి సేవ

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్07,ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణంలో చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య దనవంతరి దేవాలయం లో 2025సెప్టెంబర్ 7 ఆదివారం (భానువాసరే ) భాద్రపద మాసం శుక్ల పక్షం, పూర్ణిమ పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజుఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్లఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది పౌర్ణమిపర్వదినంపురస్కరించుకొని శ్రీసూర్యధన్వంతరిదేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవనిర్వహించడంజరిపారు ఈ కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, నాయిని విద్యాసాగర్ రావు,వడ్ల గట్ట శంకర్, భారతాల రాజసాగర్,పెద్దిశ్రీనివాస్,రాజేష్,ధనూరి సాయికృష్ణ, చెన్నూరి శ్రీధర్, సత్యనారాయణ మాధవి,తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు పట్టణ అధ్యక్షుడిగా సునీల్



చొప్పదండి, సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణ మాలమహానాడు అధ్యక్షుడిగా సంబోజీ సునీల్ నియామకం అయ్యారు. మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు జిల్లా శాఖ అధ్యక్షుడు కాడ శంకర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సంబోజి సునీల్ మాట్లాడుతూ మాల కులసమస్యలపై ప్రశ్నిస్తానని, రాజకీయాల్లో మాల యువతీ, యువకులను ప్రోత్సహిస్తానని అన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సమన్వయంతో నిర్వర్తిస్తానని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్చార్జి కునమల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### జిల్లా హాస్పిటల్ లో ఆకస్మిక తనిఖీ

### సేవలపై రోగులతో ఆరా



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ - 07( ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని డిస్ట్రిక్ట్ హాస్పిటల్ లో ఆదివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ, ఐసీయూ, మెటర్నిటీ, ఆర్థోపెడిక్, మేల్ వార్డుల్లో అందిస్తున్న సేవలను పరిశీలించారు. అనంతరం పలువురు రోగులతో మాట్లాడారు. ఏ అనారోగ్య సమస్యతో ఆసుపత్రికి వచ్చారని, ఇక్కడ సేవలు ఎలా అందుతున్నాయో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రతి రోగికి ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేట గ్రామంలో ఫీవర్ సర్వే చేయాలని జిల్లా వైద్యాధికారి రజితను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు

## బాబోయ్ వీధి కుక్కల సంచారం

### పల్లెల్లో జంకుతున్న ప్రజలు



ఎల్లారెడ్డిపేట (సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల పరిసర ప్రాంతాలలో వీధి కుక్కల సంచారంతో ఒక పిల్లల్లో వృద్ధులలో భయాందోళనకు పల్లెల్లో రోడ్డుపై వెళ్లే పరిస్థితి లేదని గొల్లపెల్లి బొప్పాపూర్ తిమ్మాపూర్ పిల్లలు రోడ్డుపై వెళ్లేటప్పుడు దాడి చేస్తున్నాయని గ్రామస్తులు వాపోయారు బొప్పాపూర్ లో ప్రభుత్వ లెక్చరర్ ను విష్ణు పై దాడి చేశాయి పిల్లలు పాఠశాలకు వెళ్లే దారిలో వెళ్లలేని పరిస్థితి ఉందని గ్రామస్తులు వాపోయారు ప్రభుత్వం యంత్రాంగం గ్రామపం చాయతీ చొరవ చూపాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు

# జీఎస్టీ పన్నుల భారం తగ్గింపు పట్ల బిజెపి శ్రేణుల సంబరాలు

### ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం - ప్రజలకు భారీ ఊరట కలిగించే నిర్ణయం మోదీ ప్రభుత్వం తీసుకుంది

### బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్



చొప్పదండి, సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి): నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడం పట్ల బిజెపి శ్రేణులు సంబరాలు చేపట్టారు. చొప్పదండి మండల శాఖ అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో ఆర్నకొండ లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకునిముందుకెళ్తోందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతుందని తెలిపారు. దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుందని, పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి అన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయన్నారు.. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదన్నారు. దసరా %-% బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గిఫ్ట్ ఇచ్చారని , పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా జీఎస్టీ పన్నుల భారాన్ని తగ్గించడం హర్షణీయమన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని , పేద కుటుంబాల రోజువారీ ఖర్చులు తగ్గించడమే లక్ష్యం గా పనిచేస్తుందన్నారు. ఇంటి కి అవసరమైన నూనె, పేస్టు, సబ్బు, షాంపూ, బేబీ డైపర్స్ ఇలా అనేక నిత్యవసర వస్తువులన్నింటినీ 18 శాతంనుంచి కేవలం 5 శాతం కి తగ్గించడం శుభపరిణామం అన్నారు. దీంతో రోజువారీ అవసరాలపై ప్రజలకు భారీ ఉపశమనంలభించనుందన్నారు. సెప్టెంబర్ 22 నుంచి నూతన జీఎస్టీ అమల్లోకి రానుందనన్నారు. రాబోయే దసరా దీపావళి పండుగకు మిఠాయిలు, బట్టలు, వాహనాలు, ఎలక్ట్రానిక్స్ ఇవన్నీ ఇక మరింత చౌకగా లభించనున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ నిజాయితీ గల పాలన వల్లే ఇది సాధ్యమని, మహిళలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు అందరికీ లాభం జరగనుందని తెలిపారు. ముఖ్యంగా ఆరోగ్యరంగానికి భారీ ఊరట లభించనుందని, ఆరోగ్య రంగంలో పేదలకు పెద్ద ఊరట కలిగించేలా జీఎస్టీ లో నిర్ణయాలు తీసుకున్నారని , హెల్త్ సెక్టార్ అవసరమయ్యే మందులు, పాలసీలు చాలా చౌక ధరలకే లభించనున్నాయన్నారు. ఇందులో ముఖ్యంగా హెల్త్ , లైఫ్ ఇన్సూరెన్స్ పై జీఎస్టీ 18 శాతం నుంచి నిల్ కి తీసుకువచ్చారని , ఇది గొప్ప పరిణామమన్నారు.రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలిచేది మోదీప్రభుత్వమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయాలు రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేలా అనేక సంక్షేమ పథకాల తో లబ్ధి చేకూరేలా ఉన్నాయన్నారు. ఇప్పుడు వ్యవసాయ యంత్రాలు, కోత, విత్తనాల పరికరాలు ,ఇవన్నీ 12 శాతం నుంచి 5 శాతం కి తగించిందన్నారు. రైతు ఖర్చులు తగ్గి ఉత్పత్తి పెరిగేలా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అలాగేపేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించే మోదీ ప్రభుత్వ సంకల్పం తో ముందుకు కొనసాగుతుందని తెలిపారు. మ్యాప్స్, పుస్తకాలు, నోట్‌బుక్స్, పెన్సిల్స్, ఎరైజర్స్ ఇటువంటివన్నింటిపై జీఎస్టీ మినహాయింపు లభించిందని తెలిపారు.విద్యార్థులపై భారమయ్యే పన్నులు తగ్గించి, విద్య ఖర్చులు తక్కువ చేశారన్నారు. మధ్యతరగతి కుటుంబాల కలల వాహనాలు ఇప్పుడు మరింత అందుబాటులో ఉండేలా సామాన్యుడి కలల వాహనాలు ఇక మరింత తక్కువ ధరకు లభించనున్నాయన్నారు. పెట్రోల్, డీజిల్ హైబ్రిడ్ కార్లపై , త్రిచక్ర వాహనాలు , బైకులు , సరుకు వాహనాలు ల జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతం కు తగ్గించారనన్నారు. ఎలక్ట్రానిక్స్ వస్తువులు పరికరాలుమరింత చౌకగా లభించనున్నాయన్నారు. ఇంటి సదుపాయాలు తక్కువ ధరలో అందేలా మోదీ ప్రభుత్వం జీఎస్టీ లో పెనుమార్పులు మార్పులు చేసిందన్నారు. ప్రాసెస్ రిఫార్మ్స్ %-%ఎంఎస్ఎంఈ కి పెద్ద వరం లాంటిదని , ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ 3 రోజుల్లో జరగనుందని, సులభమైన రీఫండ్ సిస్టమ్, జీరో రేటెడ్ సప్లైలు జరిగి చిన్న వ్యాపారాలు,ఎంఎస్ఎంఈ కి భారీగా ప్రయోజనం జరగనుందన్నారు. మోదీ పాలనలో ధరల భారం నుంచి ఉపశమనం లభించి అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. నీతి గల, నిజాయితీ గల మోదీ ప్రభుత్వంలో సామాన్య ప్రజలపై పన్నుల భారం భారీగా తగ్గిందని, వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా నిర్ణయాలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి బిజెపి మండల శాఖ పక్షాన ధన్యవాదాలుతెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కాంగ్రెస్ పాలనలో భారమైన పన్నులతో ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. అటు తెలంగాణలోనూ, ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ప్రజలపై ట్యాక్స్‌లు విపరీతంగా వేస్తున్నారన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, ఇంధన ధరలు పెంపు, మద్యం ధరలు పెంపు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపు, బస్సు చార్జీలు పెంపుఇలా అన్నీ సామాన్యుడి జీవితాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదనీ, పరిశ్రమలు కుదేలవుతున్నాయనీరైతులు%-%ఉద్యోగులు నిరాశ చెందుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, బిజెపి మాజీ మండలధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, బైరగోని గిట్టు గౌడ్, ఊకంటి నరసింహారెడ్డి, రామగిరి శ్రీనివాస్, పెద్ది వీరేశం, ఎడ్ల సురేష్, దామెర మధుసూదన్ రెడ్డి, జక్కుల అంజయ్య, సాదుల రమేష్ ,కుక్కల అంజయ్య, దయ్యాల శేఖర్, దామెర హరినాథ్ రెడ్డి, గంటల రామచంద్ర రెడ్డి, గంగారెడ్డి, గుంట ఐలయ్య, మడ్డి పరుశు రాములు, చొప్పదండి సురేష్, తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

ఎల్లారెడ్డిపేట (సెప్టెంబర్ 7) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రెడ్డి ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ,రేపా ,ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన ఉన్నత ఉద్యోగాలు, వ్యవసాయ వ్యాపారం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచిన వారికి ఆదివారం రోజున ఘనంగా సన్మానం చేశారు.రెడ్డి సంఘం నాయకులు, నీవూరి కృష్ణారెడ్డి, వంగా గిరిధర్ రెడ్డి, దేవా రెడ్డి ,ముత్యాల ప్రభాకర్ రెడ్డి ,చందుపట్ల లక్ష్మారెడ్డి ,వంగల తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



# నిర్వాసితులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం - నాలుగు విడతల్లో రూ. ఐదు లక్షల సాయం అందిస్తాం**

**- ఇప్పటి దాకా 2889 ఇండ్లు మంజూరు చేశాము - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులకు కలెక్టర్ తో కలిసి ప్రత్యేక ప్యాకేజి కింద ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విప్**



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ – 06 (ప్రజా జ్యోతి )**
మిడ్ మానేర్ ప్రాజెక్ట్ నిర్వాసితులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ఫంక్షన్ హాల్‌లో మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులు 1550 మందికి ప్రత్యేక ప్యాకేజి కింద ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఆదివారం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీదర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఇతర మంత్రులు ఈ ప్రాంత అభివృద్ధికి మద్దతుగా నిలుస్తున్నారని వివరించారు. రూ.240 కోట్లతో ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇల్లు మంజూరు చేశామని వెల్లడించారు. ప్రత్యేక ప్యాకెజి కింద ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇళ్ళు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అందరికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల వయసు దాటిన వారి సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. మిడ్ మానేరు ప్రాజెక్ట్ నిర్మాణములో నిర్వాసితులైన 9 గ్రామాలలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా 1,550 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశామని, ఒక్కో ఇంటికి రూ. ఐదు లక్షల చొప్పున లబ్ధి చేకూరనున్నదని తెలిపారు. గత మే మాసములో దాదాపు 389, ప్రత్యేక కోటా కింద 950, ప్రస్తుతం 1550 తో కలిపి 2889 ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని విప్ వెల్లడించారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇది నిరంతర ప్రక్రియనే స్పష్టం చేశారు. అర్హులు ఎవరు ఆందోళన చెందవద్దని, అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు నాలుగు విడతల్లో రూపాయల 5 లక్షల సాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సింగిల్ విండో రేగులపటి కృష్ణ దేవరాయలు, హౌసింగ్ శాఖ పీడీ శంకర్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, వేములవాడ తహసీల్దార్ విజయ్ ప్రకాష్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్ర తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు పెన్షన్ దారులతో ధర్నా

**పెన్షన్ల పెంపులో సీఎం వైఖరిని నిరసిస్తూ రేపు మహా ధర్నా - పుట్ట రవి మాదిగ , జిల్లా ఇన్చార్జ్**

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):**
రాష్ట్రంలో పెన్షన్ల పెంపుపై సీఎం రేవంత్ రెడ్డి వైఖరిని వ్యతిరేకిస్తూ సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, వికలాంగుల హక్కుల పోరాట సమితి (%ఎన్రూా%) నాయకులు ప్రకటించారు. 2023 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి అమలు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో వికలాంగులకు పెన్షన్ రూ.6,000 పెంచుతామని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేతగీత, బీడీ కార్మికులు సహా చేయూత పెన్షన్లను రూ.4,000కు పెంచుతామని హామీ ఇచ్చిన , ప్రభుత్వం ఇప్పటికీ ఈ హామీపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం నిరసనకారుల ఆవేదనకు కారణమైంది. ఈ నేపథ్యంలో తంగళ్ళపల్లి మండలం మండేపెల్లి కెసిఆర్ నగర్‌లో ఎమ్మార్పీఎస్ మరియు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. సమావేశంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సావనపెల్లి బాలయ్య మాదిగ మాట్లాడుతూ, సామాజికంగా బలహీన వర్గాలు, వికలాంగులు, వృద్ధులు, కార్మికుల కోసం ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలి. లేకపోతే



రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జ్ పుట్ట రవి మాదిగ మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించడం మానవత్వానికి విరుద్ధం. రేపటి ధర్నాలో వేలాది మంది పెన్షనుదారులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేయాలని. పెన్షన్ల పెంపు కోసం ఇది ఆరంభమే, సాధించేవరకు పోరాటం కొనసాగుతుంది అని స్పష్టం చేశారు. రేపటి ధర్నా విజయవంతం కావడానికి అన్ని వర్గాల ప్రజలు, పెన్షనుదారులు, సామాజిక సంస్థలు, రాజకీయ పార్టీలు ఐక్యంగా పాల్గొని సహకరించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్, వికలాంగుల జిల్లా కన్వీనర్ సడిమెల శోభ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టిని అడ్డుకున్న రైతులు

**ఎలాంటి అనుమతులు లేకుండా 70 ట్రాక్టర్లతో**

**జెసిబి తో అక్రమ మట్టి రవాణా.**

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి):**
మండలంలోని గట్టేపల్లి శివారు నుండి ఆదివారం సెలవు రోజున ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ దారులు దాదాపు 70 ట్రాక్టర్ల తో జెసిబి ద్వారా అక్రమ మట్టి తరలిస్తుండగా చుట్టుపక్కల పొలాల రైతులు రహదారి ధ్వంసం అవుతుందని అడ్డుకున్నారు. రహదారి చెడిపోవడంతో మట్టి పోయాలని రైతులు ట్రాక్టర్లను అడ్డుకోవడంతో అక్రమ దారులు



వారితో వాగ్వివా దానికి దిగి, మేము మట్టి పోయం ఏం చేసుకుంటారు చేసుకో అంటూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడంతో రైతులు తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ దాదాపు 70 ట్రాక్టర్లతో ఉదయం నుండి అక్రమంగా మట్టి రవాణా చేయడంతో రహదారి మొత్తం ధ్వంసం ఐ నడవడానికి కూడా వీలు లేకుండా మేము పంట పొలాలకు వెళ్లాలంటే వెహికల్ మీద కూడా వెళ్లే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం కావడంతో అక్రమ మట్టి రవాణాకు ఆక్రమణదారులు ఇష్టారాజ్యంగా మట్టిని తరలిస్తున్నారు. సంబంధిత జిల్లా అధికారులు మండల అధికారులు స్పందించి వెంటనే అక్రమ మట్టిని నిలుపుదల చేయాలని చుట్టుపక్కల పొలాల రైతులు వేడుకుంటున్నారు.

# డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయండి!

**కోతి రాంపూర్ పోచమ్మ దేవాలయం వద్ద నిలుస్తున్న మురుగునీరు**

**మున్సిపల్ అధికారుల జాడే లేదాయే!? - అధికారులు**

**పట్టించుకోవాలి**



**కరీంనగర్ సెప్టెంబర్ 07( ప్రజా జ్యోతి )**
కరీంనగర్ పరిధిలోగల కోతి రాంపూర్ లో పోచమ్మ వాడలో గల పోచమ్మ దేవాలయం వద్ద మురుగునీరు నిలిచిపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోచమ్మ వాడలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో దేవాలయ పరిసర ప్రాంతాల వద్ద మురుగు నీరు అంతా నిలిచిపోయి పందులకు కుక్కలకు ఆవాసాలుగా మారింది. దేవాలయానికి వచ్చే భక్తులకు ఈ దుర్గంధం వలన వచ్చే దుర్వాసనతో ముక్కులు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. క్షేత్రస్థాయిలో ఇబ్బందికర పరిస్థితులు ఉన్న సంబంధిత శాఖ అధికారులు పట్టింపులు లేదని చెప్పాలి. అధికారుల పర్యవేక్షణ లోపంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుధ్యం పనులు నిర్వహించాల్సిన సిబ్బంది కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇక్కడ పరిస్థితులను చూసి చెప్పకనే చెప్పవచ్చు. పారిశుద్ధం లోపించడంపై తగు చర్యలు చేపట్టాలని అర్చకులు కాలనీవాసులు పలుమార్లు ఫిర్యాదు చేసిన కూడా ఫలితం శూన్యం అనే చెప్పాలి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఆలయం వద్ద నీరు నిలవకుండా. మురుగు లేకుండా చూడాలని... డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేలా. చూడాలని భక్తులు ఈ సందర్భంగా కోరుతున్నారు.

# అందరి కృషి వల్ల గణపతి నవరాత్రులు, నిమజ్జనం బ్రహ్మాండంగా జరిగాయి

**- మిలాద్ ఉన్ నబీ వేడుకలు విజయవంతం చేద్దాం**

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 07, (ప్రజాజ్యోతి)**
గణపతి నవరాత్రి ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరిగాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాఖడే,లక్ష్మి కిరణ్,సంభంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చూసుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే విధంగా పరిపాలన ఉంటుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జరిగే మిలాద్ ఉన్ నబీ వేడుకలు కూడా విజయవంతం చేయాలని అధికారులను నరేందర్ రెడ్డి కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సమద్ నవాబ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దన్న సింగ్,దండి రవీందర్,బొబ్బిలి విక్టర్,అస్థాపురం రమేష్,కుర్ర పోచయ్య,మాసుం ఖాన్, మహమ్మద్ భారీ, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిత్ర కుటుంబాన్ని పరామర్శించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ అధికారులు



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 07, (ప్రజాజ్యోతి)**
మానకొండూరు మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన ఆరోగ్య మిత్ర గాలి పెళ్లి అంజనేయులు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ సందర్భంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ అధికారులు, ఫీల్డ్ స్టాఫ్, డీసీలు, డీఎంలు, టీమ్ లీడర్లు, ఆరోగ్య మిత్రలు ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.తక్షణ సహాయం కింద రూ.1,10,000 ఆర్థిక చేయూతను కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా తోడ్పడతామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ జనరల్ మేనేజర్ డా. బి. నరేష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్లు, జిల్లా మేనేజర్లు, టీమ్ లీడర్లు, ఆరోగ్య మిత్రలు పాల్గొన్నారు.

## కరీంనగర్ మోర్ సూపర్ మార్కెట్‌లో కుళ్లిపోయిన గుడ్లు




**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 07, (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ పట్టణంలోని మంకమ్మతోటలో ఉన్న మోర్ సూపర్ మార్కెట్‌లో నాసిరకం గుడ్ల విక్రయంపై హంగామా చోటుచేసుకుంది .ఒక్కో ప్యాక్‌లో 6 గుడ్లను రు,69కి విక్రయిస్తున్న మార్కెట్ యాజమాన్యం, ఆకర్షణీ యమైన ప్యాకింగ్‌లో గుడ్లను ఉంచినప్పటికీ అవి పూర్తిగా శుభ్రపరచని స్థితిలోనే ఉన్నాయని కస్టమర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక గుడ్డును పగులగొట్టి చూడగా పచ్చసొనలో రక్తం గడ్డకట్టినట్టు కనిపించడంతో పాటు, ఇల్లంతా దుర్వాసనతో నిండిపోయిందని వినియోగదారులు ఆరోపించారు.సూపర్ మార్కెట్ సిబ్బందిని నిలదీసిన కస్టమర్‌కు, “గుడ్ల కంపెనీ కస్టమర్ కేర్‌కి కంప్లైంట్ చేయండి” అని సమాధానమిచ్చినట్లు సమాచారం. దీంతో ఆగ్రహంతో బాధితుడు నేరుగా ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు స్వీకరించిన ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అంకిత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం మోర్ సూపర్ మార్కెట్‌లో తనిఖీలు జరిపింది. నాసిరకం గుడ్ల విక్రయం, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అంశాలపై విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు

# కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టింది బీఆర్ఎస్ కుంగింది

- వారి హయంలోనే- కొందరు కాళేశ్వరం లేకుంటే నీళ్లు లేవని ఫ్లెక్సీలు కడుతున్నారు
- కుంగిన మెడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజ్ ఫోటోలు ఫ్లెక్సీలో కట్టాలి
- మేడిగడ్డ పనిచేయకపోయినా అన్ని ప్రాజెక్టుల్లో నీళ్లు ఉన్నాయి.
- ఆ ప్రాజెక్టు వద్ద నీళ్లు నిలిపితే ఎన్నో గ్రామాలు ముంపునకు గురవుతాయి.
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 6( ప్రజా జ్యోతి )**
వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని శ్రీ కన్వెన్షన్ లో మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులకు ఆదివారం ప్రత్యేక ప్యాకేజీ కింద 1550 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది బీఆర్ఎస్ అని కుంగింది వారి హయాంలోనేనని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విమర్శించారు.ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.గత ప్రభుత్వం 5 లక్షలు ఇస్తానని మోసం చేసిందని విమర్శించారు. దాని పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని గుర్తు చేశారు. అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, వంటి అనేక మందితో కలిసి నిరసనలు చేశామని పేర్కొన్నారు.వెనుకబడిన వేములవాడ ను అభివృద్ధి చేయాలని అనేక ధర్నా లు చేశామని తెలిపారు. నేడు ప్రజా ప్రభుత్వంలో వెనుకబడిన వేములవాడ ను ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఇతర మంత్రులు ఈ ప్రాంత అభివృద్ధికి మద్దతుగా నిలుస్తున్నారని వివరించారు. రూ.240 కోట్లతో ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇల్లు మంజూరు చేశామని వెల్లడించారు. ప్రత్యేక ప్యాకెజి కింద ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇళ్ళు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అందరికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల వయసు దాటిన వారి సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు సమస్యల పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. మిడ్ మానేరు ప్రాజెక్ట్ నిర్మాణములో నిర్వాసితులైన 9 గ్రామాలలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా 1,550 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశామని, ఒక్కో ఇంటికి రూ. ఐదు లక్షల చొప్పున లబ్ది చేకూరనున్నదని తెలిపారు. గత మే మాసములో దాదాపు 389, ప్రత్యేక కోటా కింద 950, ప్రస్తుతం 1550 తో కలిపి 2889 ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని విప్ వెల్లడించారు.అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇది నిరంతర ప్రక్రియనే స్పష్టం చేశారు. అర్హులు ఎవరు ఆందోళన చెందవద్దని, అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. కష్టాలు ఉన్న వారి వెంట కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇచ్చారు కొందరు కాళేశ్వరం లేకుంటే నీళ్లు లేవని ఫ్లెక్సీలు కడుతున్నారని, వాళ్లను ఏమనలో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కాళేశ్వరం లోని మేడిగడ్డ వద్ద అసలు నీరే ఆపలేదని, అన్నారం సుందిళ్ల వద్ద బొంగలు పడి చుక్క నీరు నిలవలేదని తెలిపారు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు సమగ్ర విచారణ జరిపి నీరు నిలిస్తే ప్రమాదమని రిపోర్ట్ ఇచ్చారని,నీళ్ల ఆపడం వల్ల కింద గల 40 గ్రామాలతో పాటు భద్రాచలానికి ఇబ్బంది తలెత్తుతుందని అధికారులు తెలిపారని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్టు.. వారి హయాంలోనే కృంగిపోయింది దేశ చరిత్రలోనే ఇలాంటి ఘటన ఎప్పుడు జరగలేదని గుర్తు చేశారు.ప్రాజెక్టులో చుక్క నీరు ఆపకున్న కొందరు రాజకీయ పబ్బం పబ్బం గడుపుకునేదుకు, రైతులను తప్పుదోవ పట్టించడానికి కొందరు ఫ్లెక్సీలు అక్కడక్కడ ఫ్లెక్సీలు కడుతున్నారని విమర్శించారు. వాటిని చూసిన ప్రజలే ముక్కున వేలేసుకుంటున్నారని వివరించారు.ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కట్టిన ఎల్లంపల్లి,కాంగ్రెస్ పార్టీ కట్టిన శ్రీరాం సాగర్ ప్రోజెక్ట ద్వారా నీళ్లు వస్తున్నాయని తెలిపారు.రంగురంగుల బ్రోచర్లు తయారు చేయడంలోమిడ్ మానేరు,ఎల్ఎండికి, ఎల్లంపల్లి నుండి వరద కాలువకు ఎస్సారెస్పీ నుండి నీళ్లు వస్తున్నాయని స్పష్టం చేశారు. రంగురంగుల బ్రోచర్లు తయారు చేయడంలో ఫ్లెక్సీలు కట్టడంలో ఆ పార్టీ వారు ఆరితేరారని, రైతులారా ప్రజలారా బిఆర్ఎస్ వారు అల్లే కట్టు కథలను నమ్మవద్దని సూచించారు.గతంలో వేములవాడ దేవస్థానం అభివృద్ధి చేయకుండా బ్రిడ్జి నిర్మాణం చేయకుండా చేసినట్లుగా రంగురంగుల బ్రోచర్లతో ప్రజలను మభ్య పెట్టారని గుర్తు చేశారు. నేడు ప్రజా ప్రభుత్వం లో వేములవాడ పట్టణం దేవస్థానం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని తెలిపారు.

**ప్రజలను తరలించి కుంగిన ప్రాజెక్ట్ లు చూపెట్టాలి**

గతంలో ప్రజలను బస్సుల్లో తరలించి కాళేశ్వరం ప్రాజెక్టు చూపించినట్టుగా,నేడు కూడా బస్సుల్లో ప్రజలను తరలించి కుంగిన మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలను చూపెట్టాలని పేర్కొన్నారు అప్పుడు వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయని స్పష్టం చేశారు.కుంగిపోయిన మేడిగడ్డ, ఇసుక దిబ్బల్లో కింది నుండి వెళు న్న అన్నారం సుందిళ్ల ఫోటోలను గ్రామాల్లో కట్టండి అని సూచించారు. పి సి గోస్ కమిషన్ విచారణ చేపట్టి కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని చెప్పారని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టుపై చర్చించి సిబిఐ ఎంక్వైరీ వేస్తామని ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.కాళేశ్వరం నీరు చుక్క వాడకుండానే ఉమ్మడి రాష్ట్రంలో కంటే గత సంవత్సరం రెండు లక్షల పై చిలుకు మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించామని వెల్లడించారు.ప్రాజెక్టులోకి వస్తున్న ప్రతి చుక్క నీరు యధావిధిగా సముద్రంలోకి వెళ్తుందని విప్ వివరించారు.నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు ఇచ్చిన నివేదికను కూడా బీఆర్ఎస్ వారు తప్పుపడుతున్నారని చెప్పారు.వారు మద్దతిస్తేనే వారి హయాంలో లోక్ సభలో నేషనల్ డ్యాన్స్ సేఫ్టీ సంస్థ ఏర్పడిందని గుర్తు చేశారు



# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**చొప్పదండి, సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం భూపాలపట్నం మాజీ సర్పంచ్ తోడేటి దేవిడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వెదురుగట్ట గ్రామంలో పాముకాటుతో మృతి చెందిన చిన్నారి దీప్తిక కుటుంబ సభ్యులను, పట్టణానికి చెందిన మైనారిటీ నాయకుడు మహమ్మద్ చాంద్ పాషా తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చాకుంట మాజీ సర్పంచ్ గంకిడి మాధవరెడ్డి గుండెపోటుతో మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

## యూరియా బస్తాల పంపిణీని పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ముత్యాల మల్లేష్ యాదవ్

### రైతులు ఆందోళన చెందొద్దవద్దని చెందవద్దని పిలుపు



**సైదాపూర్ సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** రైతులకు సరిపడా యూరియాను అధిక మొత్తంలో సరఫరా చేసేలా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నారని ,రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్ రైతులకు ధైర్యం చెప్పారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్కేపల్లిలోని సొసైటీ వద్ద యూరియా బస్తాల పంపిణీని ముత్యాల మల్లేష్ యాదవ్ పర్యవేక్షించారు.యూరియా బస్తాల పంపిణీ వద్ద ఉన్న సీఐ వెంకట్ గౌడ్,ఎస్ఐ తిరుపతి, వ్యవసాయ శాఖ అధికారి వైదేహి, ఏఈవో వంశీలను యూరియా పంపిణీలో గల ఇబ్బంది పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ రైతులకు కావలసినంత యూరియా వస్తుందని రైతులు సహనం కోల్పోవద్దని విజ్ఞప్తి చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ తో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నారని ,యూరియా పంపిణీలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక బద్ధంగా యూరియాను పంపిణీ చేయాలని వారు అధికారులను కోరారు.

# ఎస్సీ ,ఎస్టీల ఫిర్యాదులకు అధికారులు వెంటనే స్పందించాలి

## వాళ్లకు సత్వరమే న్యాయం జరిగేలా చూడాలి, లేదంటే ఎంతటి వారైనా శిక్షకు అర్హులవుతారు

### జాతీయ ఎస్సీ కమిషన్ నెంబర్ - వడ్డేపల్లి రామచందర్



**ఎన్టిపిసి ,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 7:** ఎస్సీ ఎస్టీలు తమకు అన్యాయం జరిగిందని అధికారులకు ఫిర్యాదులు వేస్తే వెంటనే స్పందించి వాళ్లకు సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని ,లేదంటే ఎంతటి వారైనా శిక్షకు అర్హులవుతారని జాతీయ ఎస్సీ కమిషన్ నెంబర్ వడ్డేపల్లి రామచందర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాల అయినప్పటికీ చాలామందికి జాతీయ ఎస్సీ కమిషన్ ఉందని ఇంకా తెలియదన్నారు. దళితుల అభ్యున్నతికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో 338 వ అధికరణ కింద జాతీయ ఎస్సీ కమిషన్ కి సివిల్ కోర్టు పవర్స్ కల్పించారన్నారు. దళితులను కులం పేరుతో దూషించినా, అత్యాచారం చేసినా, దాడి చేసినా, భూములు లాక్కున్నలేక ఇంకా, ఏ రకంగా నైనా ఇబ్బంది పెట్టినా జాతీయ ఎస్సీ కమిషన్ ను సంప్రదించే విధంగా అవకాశం కల్పించారన్నారు. మనదేశంలో జ్యూడిషియల్ పవర్ ఏ కమిషన్ కి లేదని కేవలం ఎస్సీ ఎస్టీ కమిషన్ కి మాత్రమే ఉందని తెలిపారు.జాతీయ ఎస్సీ కమిషన్ కి భారత రాజ్యాంగం విశేషాలను కల్పించిందన్నారు. దళితులపై దాడి జరిగినప్పుడు పోలీసులు రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోనప్పుడు ,జాతీయ కమిషన్ టేక్ అప్ చేస్తుందని, దళితులకు అన్యాయం జరిగినప్పుడు ప్రభుత్వ అధికారులైనటువంటి పోలీసులు గాని ,రెవెన్యూ అధికారులు గానీ స్పందించకపోతే వారి పైన కూడా యాక్షన్ తీసుకునే అధికారం జాతీయ ఎస్సీ కమిషన్ కి ఉంటుందన్నారు. పిటిషన్ అందిన వెంటనే నోటీసు జారీ చేస్తాం, నోటీసు స్పందించకపోతే అప్పిలేట్ అథారిటీ, అయినటువంటి జిల్లా కలెక్టర్లు లేదా ఎస్పీ స్థాయి అధికారులకు పిలిచి వాళ్లకు సమస్య పరిష్కరించాలని చెబుతాం, వాళ్లు కూడా స్పందించకపోతే, ప్రిన్సిపల్ సెక్రటరీకి, చీఫ్ సెక్రటరీ లతో సమస్య పరిష్కరించేలా చేస్తామన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ, ఎస్టి బీసీ అభ్యున్నతికి పాటుపడుతున్నారన్నారు. ఈ కమిషన్లను బలోపేతం చేయడానికి మోడీ ఎంతో కృషి చేస్తున్నారన్నారు . ఏదైనా ఫిర్యాదు వస్తే నోటీస్ ఇస్తాం, నోటీసుకు స్పందించకపోతే, సమన్సీస్ చేస్తాం, సమెన్స్ ద్వారా పరిష్కారం కాకపోతే అరెస్టు వారెంట్ ఇచ్చి ఎంత పెద్ద పోలీసు అధికారి అయిన, ఐఏఎస్ అధికారి అయిన అరెస్టు చేసే పవరు మన జాతీయ కమిషన్ ఉందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ ప్రజల ఫిర్యాదులకు అధికారులు స్పందించకపోతే తమకు తెలపాలన్నారు. అధికారులు స్పందించి వన్యాయం చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. లేదంటే ఎంతటి అధికారి నైనా శిక్షించే అధికారం తమకుందని హెచ్చరించారు.

## జాతీయ మాల మహానాడు మంథని నియోజకవర్గం ఇంచార్జ్ గా కందుగుల రాజన్న నియామకం



**మహాముత్తారం,సెప్టెంబర్ 7. ప్రజాజ్యోతి:** జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ గారి ఆదేశాల మేరకు కాటారం మండలం చెందిన కందుగుల రాజన్న ను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నియోజకవర్గం ఇంచార్జ్ గా ప్రకటించారు. నూతనంగా నియమితులైన నియోజకవర్గం ఇంచార్జ్ కందుగుల రాజన్న నియోజకవర్గం కేంద్రం డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ మాల మహానాడు కమ్యూనిటీ హాల్ యందు రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బాణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు.నూతనంగా నియోజకవర్గం ఇంచార్జ్ గా నియామకమైన కందుగుల రాజన్న మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన నిర్వహించే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలని సూచించారు త్వరలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గం డివిజన్, మండల ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు అప్పాల పోచమల్లయ్య,టీం అధ్యక్షులు నూకల శంకర్, మండల అధ్యక్షులు జంజర్ల రాజు, ఎరుకల ప్రవీణ్, బండి రాజయ్య, కొవ్వూరి రాజలింగు, కొవ్వూరి వేణు ప్రసాద్, ,వసుల పోచయ్య,బొడ్డేల్లా రవి,ఆర్ల జ్ఞాని, డికొండ లక్ష్మణ్, ఆర్ల సందీప్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్

**వర్ధన్నపే : సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఇల్లంద గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పాల్గొన్నారు. మండల అధ్యక్షులు కొండేటి అనిత సత్యం ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, ప్రజలు ఇప్పుడు బిజెపి వైపు చూస్తున్నారని, ఎందుకంటే బిజెపి దేశం కోసం, ధర్మం కోసం నిలబడే ఏకైక పార్టీ అని అన్నారు.ఆయన తన ప్రసంగంలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, ప్రతి ఒక్కరూ బూత్ స్థాయి నుండి ఇంటింటికి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సుపరిపాలన గురించి వివరించాలని కోరారు. "కార్యకర్తలే పార్టీకి అండదండ. మీరే మాకు ధైర్యం, మీరు లేనిదే మేము లేము," అని శ్రీధర్ ఉద్వేగంగా ప్రసంగించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని, ఈ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శించారు. టిఆర్ఎస్ పాలన చూసి ప్రజలు విసుగెత్తిపోయారని, కాంగ్రెస్ గురించి చెప్పనవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరిగినా విజయం బిజెపిదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని, అందుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సీట్లను గెలుచుకోవడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై



ఈ సమావేశంలో చర్చించారు. అలాగే, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెలంగాణ గ్రామాల అభివృద్ధికి ఎలా కృషి చేస్తుందో ప్రజలకు వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షురాలు కొండేటి అనితతో పాటు జలగం రంజిత్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి సత్యం, రాయపురం కుమారస్వామి, పెద్దూరి రాజు, నాంపల్లి యాకయ్య మరియు పలువురు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.